# Saantini Sankalpinche

Singer: Vijaya Vipanchi

## TELUGU

శాంతిని సంకల్పించే శంఖారావం
సురసీమను తలపించే సంఘీభావం
ఇదే ఇదే నవ భారత గీతాసారం
కాంచిన కాంచన స్వప్నపు సాక్షాత్కారం || శాంతిని ||

దేశం ఏమిచ్చిందని దూషించుట దోషం
దేశానికి ఏమిస్తే తీరును ఋణ శేషం
బ్రతుకిచ్చిందెవరు మెతుకిచ్చిందెవరు
ఆకాంక్షలకాధారం చూపించిందెవరు || శాంతిని ||

కాలి గోరు గాయ పడితే కంట నీరు తీరగదా
వేరు చివర చీడ పడితే చిగురు నేలకొరగదా
ప్రాంతం ఏదైనా భాషలు వేరైనా
దేశమంత ఒక్కటన్నదేహ స్పర్శ పోవునా || శాంతిని ||

Generated by Vijayavipanchi